క్లుప్తంగా

విద్యార్థినులకు ప్రోత్సాహకం



బహుమతి అందజేస్తున్న దేవి రవీందర్

కొండపాక(గజ్వేల్): కుకునూరుపల్లి మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు కానుగుల అంజన, సిల్వేరు అఖిల పదో తరగతి ఫలితాల్లో పది జీపీఏ సాధించడంపై రైతు బంధు సమితీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దేవి రవీందర్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం సర్పంచ్ బచ్చలి మహిపాల్‌తో కలిసి విద్యార్థునులను సన్మానించి, రూ.10వేలు నగదు ప్రోత్సాహకం అందించారు. కార్యక్రమంలో ఎంపీఓ వీరరాజు, రజక సంఘం మండల అధ్యక్షుడు రాచకొండ మహిపాల్, మల్లేశం, స్వామి, కిష్టారెడ్డి, దుర్గయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు నర్సింలు, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఎల్లమ్మ పెద్దపట్నం



ఎల్లమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న నాయకులు

నంగునూరు(సిద్దిపేట): గౌడ సంఘం ఆధ్వర్యంలో నర్మేటలో ఐదు రోజులుగా జరుగుతున్న ఎల్లమ్మ సిద్దోగం (పెద్దపట్నం) శుక్రవారంతో ముగిసింది. ఉదయం ప్రత్యేక పూజలు చేసి అన్నదానం నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్‌రెడ్డి, సర్పంచ్ అజీద్, ఎంపీటీసీ బాబు, నారాయణ, పద్మారెడ్డి, రాజుగౌడ్, గౌడ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

మోకాళ్లపై జేపీఎస్‌ల నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న జేపీఎస్‌లు

సిద్దిపేటరూరల్: తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని జేపీఎస్‌ల జేఏసీ జిల్లా అధ్యక్షుడు నాగరాజు అన్నారు. శుక్రవారం సమ్మె 15 రోజుకు చేరుకున్న సందర్భంగా మోకాళ్లపై ఉండి నిరసన తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ నాలుగేళ్లుగా పనిచేస్తున్న జేపీఎస్‌లను ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జేపీఎస్‌లు, ఓపీఎస్‌లు పాల్గొన్నారు.

వైభవంగా రాహు పూజ



పూజలు చేస్తున్న భక్తులు

కొండపాక(గజ్వేల్): మండలంలోని మర్పడ్గ విజయదుర్గా సమేత మల్లికార్జున స్వామి క్షేత్రంలో శుక్రవారం రాహుకాల పూజ వైభవంగా నిర్వహించారు. క్షేత్రం నిర్వాహకుడు చెప్పేల హరినాథ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, భక్తులతో మహాసంకల్పం చేయించి నిమ్మడొప్పలలో దీపాలను వెలిగించారు. దుర్గామాతకు విశేష పూజలు, గణపతి అర్చన చేయించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు సుదర్శన్‌రెడ్డి, గట్టు విఠల్, నర్సింహ్మారెడ్డి, లగిశెట్టి రాజు, మర్యాల రవీందర్, రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సినిమా పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి

గజ్వేల్‌రూరల్: చిన్న సినిమాలు గొప్ప విజయాలను సాధించాలని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి పేర్కొన్నారు. సంజన ఫిల్మ్ పతాకంపై నిర్మాత పయ్యావుల గిరి, దర్శకుడు కిరణ్‌ల పర్యవేక్షణలో రూపుదిద్దుకున్న ఉర్వి సినిమా పోస్టర్‌ను శుక్రవారం మున్సిపల్ చైర్మన్ రాజమౌళితో కలిసి ఆవిష్కరించారు. సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్, అక్కారం, కొమురవెల్లి ప్రాంతాల్లో నిర్మించిన ఉర్వి సినిమా మంచి విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సినిమా హీరో మహేష్, హీరోయిన్ శృతిశంకర్, చిత్ర యూనిట్ బృందం, గజ్వేల్ ఏఎంసీ డైరెక్టర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

- దౌల్తాబాద్ సర్పంచ్‌ల డిమాండ్
- ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ట్రాక్టర్లతో నిరసన



కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న సర్పంచ్‌లు

సిద్దిపేటరూరల్: పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని సర్పంచుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి ఆలేటి రజిత మాట్లాడుతూ.. అప్పులు చేసి గ్రామ అభివృద్ధి పనులు చేపడితే ప్రభుత్వం బిల్లులు విడుదల చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. 9 నెలలుగా స్టేట్, సెంట్రల్ ఫండ్స్ నిధులు అందక పంచాయతీల నిర్వహణ భారంగా మారిందని వాపోయారు. సిబ్బంది జీతాలు, కరెంటు బిల్లులు కట్టలేక నానా ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. ప్రభుత్వం స్పందించి పెండింగ్ బిల్లులను త్వరగా అందించాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు శ్రీనివాస్, లత, చెరుకు రమణారెడ్డి, తాడూరు రవీందర్, సనాది సబిత, శివకుమార్, బండి శ్రీనివాస్, లావణ్య, కొనాయిపల్లి సురేందర్ రెడ్డి, రాజు, శ్యామల, స్వప్న పూర్ణ, కేత కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాక: గ్రామంలో చేసిన పనులకు బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నామని, త్వరగా బిల్లులు విడుదల చేయాలని దౌల్తాబాద్ మండల సర్పంచ్‌లు డిమాండ్ చేశారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పంచాయతీ ట్రాక్టర్లను నిలిపి నిరసన వ్యక్తం చేశారు. పంచాయతీలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లులు ఆలస్యం అవుతుండడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. చిన్న గ్రామ పంచాయతీల ట్రాక్టర్ లోన్ ఈఎంఐని ప్రభుత్వం మాఫీ చేయాలని కోరారు. అనంతరం కలెక్టరేట్‌లో వినతి పత్రం అందజేశారు.



ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఉంచిన ట్రాక్టర్లు

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి

కొండపాక(గజ్వేల్): రైతులు పండించిన ప్రతీ గింజకు మద్దతు ధర దక్కేలా చూస్తామని డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని దుద్దెడలో సర్పంచ్ ఆరెపల్లి మహాదేవ్‌గౌడ్‌తో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. ఏగ్రేడ్ ధాన్యం క్వింటాల్‌కు రూ.2,060, బీగ్రేడ్‌కు రూ.2,040లకు అందిస్తున్నామని, రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ధాన్యంలో తాలు, తేమ లేకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గురజాడ బాలాజీ, పీఏసీఎస్ డైరెక్టర్ శంభయ్య, సాలయ్య, ఉపసర్పంచ్ గుండెల్లి ఆంజనేయులు, వార్డు సభ్యులు మిద్దే శివకుమార్, చంద్రకళ, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంచాల చిన్న శ్రీనివాస్, నాయకులు నరేష్, గోనె శ్రీనివాస్, జైపాల్, అంజీ, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి

ప్యాడీ క్లీనర్‌ను బాగుచేయండి



మరుమాముల కొనుగోలు కేంద్రంలో పని చేయని ప్యాడీ క్లీనర్

మద్దూరు(హుస్నాబాద్): మండలంలోని మరుమాముల కొనుగోలు కేంద్రంలో ప్యాడీ క్లీనర్ పని చేయడంలేదు. దీంతో రైతులు కేంద్రాలకు తీసుకువచ్చే ధాన్యంలో దుమ్ము, ఇతర వ్యర్థాలను వేరు చేసేందుకు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. కేంద్రాల నిర్వాహకులు చిన్నపాటి మరమ్మతులను కూడా పట్టించుకోకపోవడంతో మిషన్లు వృథాగా మారాయని రైతులు ఆరోపిస్తున్నారు. ప్రైవేట్ వ్యక్తులను ఆశ్రయించి గంటకు రూ.700 నుంచి రూ.800వరకు చెల్లిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై కేంద్రం నిర్వాహకుడు నర్సింహారెడ్డిని వివరణ కోరగా.. మిషన్‌కు మరమ్మతు చేసి త్వరలో అందుబాటులోకి తెస్తామని తెలిపారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

హుస్నాబాద్: కాంగ్రెస్ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని తెలంగాణ యూత్ జోడో బూత్ జోడో ఇన్‌చార్జి శ్రీనివాస్ అన్నారు. హుస్నాబాద్ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సమీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు. అసెంబ్లీ నియోజకవర్గ, మండల, గ్రామం బూత్‌ల వారిగా కార్యకర్తలను తయారు చేస్తామని, యువత రాజకీయంగా ఎదగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు శివారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సుమన్, నాయకులు వహబ్, కుమారస్వామి, పోగుల కుమార్, సతీష్, శ్రీశైలం, శ్రీనివాస్, విద్యాసాగర్ తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న యువజన కాంగ్రెస్ నాయకులు

హనుమత్ లక్ష్మీనర్సింహ హోమం



హోమం నిర్వహిస్తున్న భక్తులు

బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకి శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో శుక్రవారం హన్‌మాన్ దీక్షాపరులు హనుమత్ లక్ష్మీనర్సింహ హోమం నిర్వహించారు. ఆలయ పూజారి శేషం మదుసూదనాచారి ఆధ్వర్యంలో హోమం చేశారు.

బాధితులకు ఎంపీ, ఎమ్మెల్సీ పరామర్శ



సర్పంచ్‌తో మాట్లాడుతున్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డి

తొగుట(దుబ్బాక): అనారోగ్యంతో సికిందరాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మండలంలోని గోవర్ధనగిరి సర్పంచ్ తోయేటి ఎల్లయ్యను ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి ఆరోగ్యంపై అడిగి తెలుసుకున్నారు. మండలంలోని కాన్గల్ గ్రామంలో ఇటీవల మృతిచెందిన తొలి మహిళా మండలి అధ్యక్షురాలు తరిగొప్పుల లచ్చవ్వ కుటుంబాన్ని ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ శుక్రవారం పరామర్శించారు. ఆర్థిక సాయం అందించి, అండగా ఉంటానని భరోసా అందించారు. ఆయనతో మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకుడు షఫీయొద్దీన్, వడ్ల సత్యం, యాదయ్య, రాములు, స్వామి ఉన్నారు.



పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్

మారిన ఫోన్ నంబర్లు

హుస్నాబాద్: సర్కిల్ పరిధిలో పోలీస్ స్టేషన్, ఎస్‌ఐల ఫోన్ నంబర్లు మారాయని హుస్నాబాద్ సీఐ కిరణ్ శుక్రవారం తెలిపారు. ప్రజలు కింద ఇచ్చిన నంబర్లను గమనించాలన్నారు.
హుస్నాబాద్ సీఐ - 8712667351,
హుస్నాబాద్ ఎస్‌ఐ - 8712667352,
హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ - 8712667470,
కోహెడ ఎస్‌ఐ - 8712667353,
కోహెడ పోలీస్ స్టేషన్ - 8712667471,
అక్కన్నపేట ఎస్‌ఐ - 8712667354,
అక్కన్నపేట పోలీస్ స్టేషన్-8712667472.
సీఐ మాట్లాడుతూ.. మొబైల్ చోరీకి గురైతే బాధితులు వెంటనే సీఈఐఆర్ సైట్‌లో ఫిర్యాదు చేస్తే, రికవరీకి అవకాశం ఉంటుందని సూచించారు.

విద్యార్థినికి కలెక్టర్ అభినందన

సిద్దిపేటరూరల్: సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కాకతీయ టెక్నో హైస్కూల్‌కు చెందిన మనస్విని ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో 10 జీపీఏ సాధించింది. ఈ సందర్భంగా శుక్రవారం విద్యార్థినిని కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అభినందించారు. విద్యార్థులు పట్టుదలతో చదివి సమాజ దిశా నిర్దేశకులుగా ఎదగాలన్నారు. కాకతీయ పాఠశాల విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించడం హర్షణీయమన్నారు.కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జగ్గు మల్లారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థినిని అభినందిస్తున్న కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

పోస్టుకార్డులతో సీఎంకు వీఓఏల వినతి



పోస్టుకార్డులను చూపుతున్న వీఓఏలు

గజ్వేల్‌రూరల్: ఐకేపీలో పనిచేస్తున్న వీఓఏల సమస్యలను పరిష్కరించాలని మండలంలోని వీఓఏలు కోరారు. పట్టణంలోని అంబేడ్కర్ భవన్ వద్ద చేపట్టిన నిరవధిక సమ్మె 5వ రోజు సందర్భంగా శుక్రవారం సీఎం కేసీఆర్‌కు పోస్టుకార్డులను పంపించారు. ఆ సంఘం ప్రతినిధులు నిఖిత, రుక్మిణి, కనకయ్య మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ 20ఏళ్లుగా పనిచేస్తున్న తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో వీఓఏలు రాజు, మహేష్, యాదగిరి, మమత, అరుణ, శ్రీనివాస్‌రెడ్డి, బిక్షపతి, కల్పన, రేణుక, సంతోష, వసంత, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

సిద్దిపేటజోన్: కేఆర్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఫౌండేషన్ చైర్మన్ వంశీధర్ రావు తెలిపారు. శుక్రవారం రైతు బజార్ వద్ద ఉచిత కుట్టు శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. నిరుద్యోగ యువతకు 60 రోజుల శిక్షణ అందించి, సర్టిఫికెట్లు అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు బాలరాజు, లింగం, సజ్జు, రాజు, సురేందర్, ఎజాజ్, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.



శిక్షణను పరిశీలిస్తున్న వంశీధర్‌రావు

ఓపెన్ జిమ్ అందుబాటులోకి తెస్తాం

దుబ్బాకటౌన్: రామసముద్రం కట్టపై ఓపెన్ జిమ్ పరికరాలు మరమ్మతు చేసి అందుబాటులోకి తెస్తామని మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేశ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం కట్టపై ఉన్న ఓపెన్ జిమ్‌ను పరిశీలించారు. జిమ్ పరికరాలు చాలా వరకు చెడిపోయాయని, వెంటనే మరమ్మతు చేయిస్తామని పేర్కొన్నారు. చిన్న పిల్లల పార్క్‌లో మూలనపడ్డ ఆట వస్తువులను, పరికరాలను కూడా వినియోగంలోకి తెస్తామని తెలిపారు. అనంతరం పట్టణంలోని అంగడి బజార్‌లో చెత్తతో నిండిపోయిన డ్రైనేజీని పరిశీలించారు. కొత్త డ్రైనేజీ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఈ పృథ్వీరాజ్, కాంట్రాక్టర్ గన్నె నరేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



పరికరాలను పరిశీలిస్తున్న కమిషనర్ గణేశ్‌రెడ్డి

సీఎం కప్ నిర్వహణపై సమీక్ష

కొమురవెల్లి(సిద్దిపేట): ఈ నెల 15 నుంచి ప్రారంభం కానున్న సీఎం కప్ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు పేర్లను నమోదు చేసుకోవాలని ఎంపీపీ తలారి కీర్తన సూచించారు. శుక్రవారం ఎంపీపీ కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. మండలంలోని రసులాబాద్, కొమురవెల్లిలో పోటీలు జరుగుతాయని, ఈనెల 14 తేదీ లోపు ఆయా పంచాయతీల్లో పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అనురాధ, ఎంపీఓ మంజుల, సూపరింటెండెంట్ రాంప్రసాద్, ఆర్‌ఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కొండపాక(గజ్వేల్): మండలంలోని వేదా ఇంటర్నేషనల్ పాఠశాల మైదానంలో సీఎం కప్ పోటీలు జరుగుతాయని ఎంపీడీఓ రాంరెడ్డి తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఆధార్, పాస్‌పోర్టు ఫొటో, ఫోన్ నంబరుతో ఎంపీడీఓ కార్యాలయంలో పేరు నమోదు చేసుకోవాలన్నారు.

అక్కన్నపేట(హుస్నాబాద్): మండల కేంద్రంలో నిర్వహించే సీఎం కప్ పోటీల్లో పోటీలకు ఈనెల 14లోపు పేరు నమోదు చేసుకోవాలని ఎంపీడీఓ కొప్పుల సత్యపాల్‌రెడ్డి తెలిపారు.

గజ్వేల్‌రూరల్: పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ దాసరి అమరావతి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. 15న ప్రజ్ఞాపూర్ బాలుర ఉన్నత పాఠశాలలో వాలీబాల్, 16న గజ్వేల్ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో కబడ్డీ, ఖోఖో, 17న పట్టణంలోని మినీ స్టేడియంలో ఫుట్‌బాల్, అథ్లెటిక్ పోటీలు జరుగుతాయని తెలిపారు. వివరాలకు ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాజిరెడ్డి 9701399639 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

దుబ్బాక: సీఎం కప్ పోటీలకు క్రీడాకారులు పేరు నమోదు చేసుకోవాలని ఎంపీడీఓ రాజేష్ సూచించారు.



కొమురవెల్లి(సిద్దిపేట): అధికారులతో మాట్లాడుతున్న ఎంపీపీ తలారి కీర్తన

జగదేవ్‌పూర్(గజ్వేల్): ఎంపీడీఓ శ్రీనివాస్‌వర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఎంపీపీ బాలేషంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చేర్యాల(సిద్దిపేట): మండల స్థాయి క్రీడా కమిటీకి చైర్మన్‌గా ఎంపీపీ, డైరెక్టర్లుగా జెడ్పీటీసీ, తహసీల్దార్, ఎస్‌ఐ, ఎంఈఓ, ఎంపీడీఓ, మున్సిపల్ కమిషనర్, పీఈటీ ఉంటారని ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్ తెలిపారు.

కోహెడ(హుస్నాబాద్): ఎంపీపీ కొక్కుల కీర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఎంపీడీఓ మధుసుదన్, తహసీల్దార్ జావిద్ అహ్మద్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మిరుదొడ్డి(దుబ్బాక): సీఎం కప్ పోటీలకు ఆసక్తి గల యువత ఆధార్ కార్డుతో పంచాయతీ కార్యదర్శిని సంప్రదించాలని ఎంపీపీ గజ్జెల సాయిలు, ఎంపీడీఓ రాజిరెడ్డి సూచించారు.

హుస్నాబాద్‌రూరల్: మండలంలో నిర్వహించే సీఎం కప్ పోటీల్లో భాగంగా మహిళలకు హుస్నాబాద్ ప్రభుత్వ బాలిక పాఠశాలలో, పురుషులకు బాలుర పాఠశాలలో క్రీడలను నిర్వహిస్తామని ఎంపీడీఓ కుమారస్వామి తెలిపారు.

డీబీఎఫ్ నాయకుల పాదయాత్ర

దుబ్బాక: మండలంలోని సూరంపల్లి సర్పంచ్ నర్సింలును పదవి నుంచి తొలగించాలని డీబీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం సూరంపల్లి అంబేడ్కర్ విగ్రహం నుంచి దౌల్తాబాద్ అంబేడ్కర్ విగ్రహం వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సర్పంచ్ నర్సింలు పాల్గొనలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను ఉల్లఘించిన సర్పంచ్ నర్సింలుపై చర్య తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సాయిలు, నాయకులు వేణు, బండారు లాలు, స్వామి, వంశీ, కుమార్, సుగుణ, ఎల్లవ్వ, మల్లవ్వ, తదితరులున్నారు.



పాదయాత్ర చేస్తున్న దళిత సంఘాల నాయకులు

సంక్షిప్త వార్తలు

◆ **సుదర్శన హోమం**
నంగునూరు(సిద్దిపేట): పాలమాకుల వేంకటేశ్వరాలయంలో శుక్రవారం సుదర్శన హోమం నిర్వహించినట్టు వైదికుడు డింగరి రంగాచారి తెలిపారు. కెనరా బ్యాంక్ మేనేజర్ విక్రమ్‌కుమార్ దంపతులు యాగంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. శ్రావణ నక్షత్రం రోజున సుదర్శన హోమం చేస్తే శుభాలు కలుగుతాయని అన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దుర్గయ్య, మల్లేశం, రామానుజం, శ్రీనివాస్, అశోక్ పాల్గొన్నారు.

◆ **మందుబాబులకు జరిమానా**
సిద్దిపేటకమాన్: మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన మందుబాబులకు సిద్దిపేట కోర్టు జరిమానా విధించింది. ట్రాఫిక్ సీఐ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని పలు చౌరస్తాల్లో ఐదు రోజుల క్రితం డ్రంకెన్ అండ్ డ్రైవ్ నిర్వహించగా, 8 మంది పట్టుబడ్డారు. వీరిని శుక్రవారం సిద్దిపేట కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి వారికి రూ.18,500 జరిమానా విధించినట్లు సీఐ తెలిపారు.

◆ **ఆర్థిక సాయం**
దుబ్బాక: ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మండలంలోని ఇందూప్రియల్‌కు చెందిన దివ్యాంగుడు వెంకటేష్ కుటుంబాన్ని ఆదుకోవాలని రాయపోల్‌కు చెందిన ఉపాధ్యాయుడు పోతురాజ్ పరశురాములు కోరారు. తన కుమారుడి పుట్టిన రోజు సందర్భంగా బాధిత కుటుంబానికి శుక్రవారం రూ.5వేలు ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు.

◆ **సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత**
మర్కూక్(గజ్వేల్): మండలంలోని దామరకుంటకు చెందిన వనం కమలమ్మకు మంజూరైన రూ.1.20లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును శుక్రవారం ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు కృష్ణయాదవ్ అందించారు. ఆయనతో సర్పంచ్ గాయత్రి, ఉపసర్పంచ్ ఆంజనేయులు, నాయకులు మహేష్, సంతోష్, వెంకటేష్, రాజు, లతీఫ్ ఉన్నారు.

◆ **అందుబాటులో జీలుగ విత్తనాలు**
చేర్యాల(సిద్దిపేట): పట్టణ కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రంలో జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు మండల వ్యవసాయ అధికారి ఎండీ.ఆఫ్రోజ్ తెలిపారు. 30 కిలోల బస్తా ధర రూ.845లు ఉందని, అవసరమైన రైతులు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్‌తో వెళ్లి కొనుగోలు చేసుకోవాలని సూచించారు.

◆ **శ్రవణ మహోత్సవం**
వర్గల్(గజ్వేల్): వర్గల్ శ్రీవిద్యాసరస్వతి క్షేత్రంలో శుక్రవారం నిర్వహించిన శ్రవణ నక్షత్ర మహోత్సవంతో ఘనంగా జరిగింది. శ్రీదేవీ, భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరునికి ఆలయ వ్యవస్థాపకుడు చంద్రశేఖర సిద్ధాంతి ఆధ్వర్యంలో విశేష పంచామృతాభిషేకం, లక్ష నామార్చన, లక్ష తులసి అర్చన చేశారు.

◆ **శిక్షణకు తరలిన ట్రైనర్స్**
సిద్దిపేటఎడ్యుకేషన్: జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియా షోటోకాన్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లాలో ఏర్పాటు చేసిన వేసవికాల శిక్షణ శిబిరానికి జిల్లా నుంచి 30మంది ట్రైనర్స్ వెళ్లినట్లు అసోసియేషన్ జోనల్ చీఫ్ భాగ్యరాజ్ తెలిపారు. శిబిరానికి జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియా రాష్ట్ర టెక్నికల్ డైరెక్టర్ సెన్సయ్ దయానంద్‌కుమార్ హాజరైనట్లు తెలిపారు.కార్యక్రమంలో రాజుమాస్టర్, పవన్‌కళ్యాణ్, ఆకాంక్ష, కీర్తన, తేజస్విని, ప్రవీణ్ తదితరులు తరలివెళ్లినట్లు తెలిపారు.

◆ **పోగొట్టుకున్న ఫోన్ అందజేత**
దుబ్బాక: మున్సిపల్ పరిధిలోని లచ్చపేట వార్డుకు చెందిన కొండ భానుచందర్ సెల్‌ఫోన్‌ను పోగొట్టుకోగా, సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి బాధితుడికి అందజేసినట్లు ఎస్‌ఐ మహేందర్ తెలిపారు. సెల్‌ఫోన్ చోరీకి గురైతే సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలన్నారు.

◆ **కేసు నమోదు**
హుస్నాబాద్: ఎస్‌బీఐ క్రెడిట్, డెబిట్ కార్డ్ యాక్టివేట్ చేస్తానంటూ గుర్తు తెలియని వ్యక్తి నుంచి వచ్చిన ఫోన్‌కు స్పందించిన ఓ వ్యక్తి డబ్బులు పోగొట్టుకున్నాడు. సదరు వ్యక్తికి క్రెడిట్, డెబిట్ కార్డ్ వివరాలు చెప్పడంతో బాధితుడి అకౌంట్లో నుంచి రూ.50,049 డెబిట్ అయ్యాయి. అనుమానం వచ్చిన బాధితుడు జాతీయ సైబర్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేసినట్లు పోలీస్‌లు తెలిపారు.

◆ **పనుల పరిశీలన**
తొగుట(దుబ్బాక): మండలంలోని బండారుపల్లి నుంచి తొగుట బండారుపల్లి, పెద్ద మాసాన్‌పల్లి మీదుగా ఎల్లారెడ్డిపేట వరకు బీటీ రోడ్డు మరమ్మతు పనులను బీజేపీ మండల అధ్యక్షుడు, తుక్కాపూర్ సర్పంచ్ చిక్కుడు చంద్రం శుక్రవారం పరిశీలించారు. ఎమ్మెల్యే రఘునందన్‌రావు కృషితో రూ.2.42కోట్లతో పనులు జరుగుతున్నాయని అన్నారు. ఆయనతో స్వామిరెడ్డి, తోలకంటి రాజు, నర్సింహరెడ్డి, ప్రవీన్, ఏసుదాసు పాల్గొన్నారు.

◆ **కంటి పరీక్షలు చేయించుకోవాలి**



నంగునూరు(సిద్దిపేట): గ్రామాల్లో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఏఎంసీ చైర్మన్ రాగుల సారయ్య అన్నారు. శుక్రవారం కొండంరాజ్‌పల్లిలో శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ విజయలక్ష్మి, ఎంపీటీసీ ప్రియాంక, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, సోమిరెడ్డి, తిరుపతి, బ్రహ్మచారి, రాజిరెడ్డి, కనకయ్య, వైద్య సిబ్బంది అంజలిరెడ్డి, శివారెడ్డి, కవిత, రేణుక, పద్మ తదితరులు పాల్గొన్నారు.

◆ **విద్యుదాఘాతంతో పాడిగేదె మృతి**
దుబ్బాకరూరల్: విద్యుదాఘాతంతో పాడిగేదె మృతి చెందింది. మండల పరిధిలోని రాజక్కపేటకు చెందిన రైతు కొర్వి మల్లయ్య తన పాడిగేదెను గురువారం సాయంత్రం పొలం వద్ద చెట్టుకు కట్టేశాడు. రాత్రి సమయంలో విద్యుత్ వైరు తెగి పాడిగేదె మీద పడడంతో షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. దీంతో రూ.90వేలు నష్టం వాటిల్లింది. ◆

◆ **సోమేశ్ కుమార్‌ను కలిసిన ట్రెసా ప్రతినిధులు**
సిద్దిపేటజోన్: సీఎం కేసీఆర్ ముఖ్య సలహాదారుడిగా నియమితులైన మాజీ చీఫ్ సెక్రెటరీ సోమేశ్ కుమార్‌ను శుక్రవారం రెవెన్యూ అధికారుల సంఘం ప్రతినిధులు కలిశారు. ట్రెసా రాష్ట్ర అధ్యక్షుడు వంగ రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గౌతమ్ కుమార్ హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

◆ **అభినందన**



తొగుట(దుబ్బాక): పదో తరగతి ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత వచ్చేలా కృషిచేసిన ఎంఈఓ సత్తు యాదవరెడ్డిని పీఆర్టీయూ నాయకులు శుక్రవారం సన్మానించారు. మండల వనరుల కేంద్రంలో ఎంఈవోను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాంచంద్రారెడ్డి, కనకారెడ్డి, మల్లారెడ్డి, హనుమారెడ్డి, గౌరీశంకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

◆ **యాత్ర విజయవంతం చేయండి**
బెజ్జంకి(సిద్దిపేట): ఈ నెల 14న కరీంనగర్‌లో నిర్వహించే హిందూ ఏక్తా యాత్రను విజయవంతం చేయాలని బీజేపీ మానకొండూర్ ఇన్‌చార్జి గడ్డం నాగరాజు పిలుపునిచ్చారు. శుక్రవారం బెజ్జంకిలో ఏక్తా యాత్ర పోస్టర్‌లు, కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దోనె అశోక్, దొంతరవేని శ్రీనివాస్, రవి, సాయిలు, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.